జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
బుధవారం, ఏప్రిల్ 15, 2026 పేజీలు: 10

### భారతరత్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు

# అందరూ కృషి చేయాలి

## నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్, ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అమూల్యమైనవని,సమానత్వం,సామాజికన్యాయం,రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి అన్నారు.రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్. భీమ్ రావ్ అంబేద్కర్ 135వ,జయంతి వేడుకలను జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోమంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు.బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, అడిషనల్ ఎస్పి వెంకటేశ్వర్లు,మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర,కులసంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు పూలమాలతో అంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళరాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదువుకొని సమాజంలో ఉన్నత శిఖరాలను అందుకోవడమే అంబేద్కర్ ఆశయ సాధన అని గుర్తు చేశారు.బి.ఆర్ అంబేద్కర్ మహనీయుడనీ వంద సంవత్సరాల

### అంబేద్కర్ ఆశయాలతోనే సమాజ

# అభివృద్ధి సాధ్యం

-యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- జిల్లా కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి బ్యూరో )** అంబేద్కర్ ఆశయాలను లక్ష్యంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీప చౌరస్తాలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి ఆయన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహబూబ్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ కళాభవన్‌లో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంబేద్కర్ ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకాలని, వాటిని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో

### అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు

# అపారమైనవి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,జిల్లా ఎస్పీ వినీత్



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)**
ఈరోజు నారాయణపేట జిల్లా కేంద్రంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలోనీ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్,ఎస్పీ,ప్రజాప్రతినిధులు అధికారులు దళిత సంఘాల నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,జిల్లా ఎస్పీ వినీత్, మాట్లాడుతూ..“విద్య మనసుని బానిసత్వం నుంచి విముక్తి చేస్తుంది; సమానత్వం కోసం పోరాడే శక్తిని ఇస్తుంది.” –డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్భారత రాజ్యాంగ నిర్మాత



## ముగ్గురు పంచాయతీ కార్యదర్శుల సస్పెండ్

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)**
విధుల పట్ల దుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రభుత్వ అధికారులను




హెచ్చరించారు.ప్రభుత్వం జారీ చేసిన 15వ,ఆర్థిక సంఘం గ్రాంట్లు మరియు ఈ-గ్రామ్ స్వరాజ్ పోర్టల్ మార్గదర్శకాలను పాటించకుండా,నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ,విధి నిర్వహణలో తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను జిల్లా



## అంబేద్కర్ ఆశయాలతోనే సమాజ

# అభివృద్ధి సాధ్యం

ఆచరించాలని ఆయన సూచించారు. భారతదేశం ఐక్యంగా, శాంతియుతంగా ముందుకు సాగడానికి అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే పునాది అని తెలిపారు.

రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించిందని పేర్కొంటూ "బోధించు, సమీకరించు, పోరాడు" అనే అంబేద్కర్ సూత్రాన్ని ప్రస్తావించారు. గ్రామీణ ప్రాంతాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. స్కాలర్‌షిప్‌లు, వసతి గృహాలు, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రతి గ్రామం, కాలనీలో లైబ్రరీలు, స్టడీ సెంటర్లు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు ఉన్నాయని వెల్లడించారు.సమాజంలో న్యాయం, సమానత్వం అత్యంత కీలకమని, సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత శక్తివంతమైన సాధనమని, అభివృద్ధి, సేవా భావం, నిష్పక్షపాత నాయకత్వాన్ని దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. చిన్న వ్యాపారాలను ప్రోత్సహించడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, ప్రభుత్వ పథకాల ద్వారా యువత, మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి రాజ్యాంగం అందించడమే కాకుండా బడుగు, బలహీన వర్గాలకు సమాన హక్కులు కల్పించిన మహానుభావుడని కొనియాడారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన నాయకుడని, బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడని తెలిపారు. జిల్లా ఎస్పీ జానకి మాట్లాడుతూ విద్యార్థులు అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, నగర మేయర్ గుమ్మాల మమత, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సునీత, ఆర్డీవో నవీన్, కుల సంఘాల నాయకులు కంచి లక్ష్మణ్, బోయపల్లి నర్సింహులు, ఎం. బాలయ్య, మల్లెపోగు శ్రీనివాస్, జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు

# అందరూ కృషి చేయాలి





క్రితమే భారత దేశం ఎలా ఉండాలి,చట్టాలు ఏ విధంగా ఉండాలి,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి,చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు బాటలు వేశారని కొనియాడారు. ప్రతి ఒక్కరు చదువుకోవాలి,అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని,ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నెలకొల్పి బడుగు బలహీన వర్గాలు,అన్ని కులాల పిల్లలందరు ఒకే దగ్గర చదువుకునేలా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నెలకొల్పి అందరికి విద్య అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని,విద్యతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన సిద్ధాంతం అంబేద్కర్ సిద్ధాంతామని అదే సిద్ధాంతాన్ని నేడు ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మెన్ తీగల సునేంద్ర,వైస్ ఛైర్మెన్ బాదం రమేష్,టౌన్ ప్రెసిడెంట్ జక్కా రాజు,ఇంచార్జ్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఫిరంగి,కోళ్ల శివ, వార్డెన్ చెన్నయ్య,జెట్టి ధర్మరాజు,గుట్ట విజయ్, ఎగిరిపల్లి కాశన్న,అంతటి కాశన్న,కొత్తపల్లిశివప్రసాద్,ప్రభాకర్,జానయ్య,కొత్త శ్రీనివాసులు, జెట్టి వెంకటేష్,డా.రమేష్ చంద్ర,గుంపల్లి అశోక్, జయశంకర్,చంటి,శ్రీనివాసులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల మహానేత అంబేద్కర్

# స్ఫూర్తితో బీఎస్పీ 42వ ఆవిర్భావ వేడుకలు



**అలంపూర్ డివిజన్ ఇటిక్యాల మండలం (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 14:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం చాగాపురంలో మరియూఎర్రవల్లి మండలం కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు.బీఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి, అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమం నినాదాలతో,అంబేద్కర్ ఆశయాల ప్రతిధ్వనితో మార్మోగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఒక వ్యక్తికి ఒక ఓటు ఒక ఓటుకు ఒకే విలువ అనే అంబేద్కర్ సూత్రం ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొన్నారు.అలాగే కాన్షీరాం ప్రారంభించిన బహుజన్ సమాజ్ పార్టీ అణగారిన వర్గాల సాధికారతకు మార్గదర్శకంగా నిలిచిందని అన్నారు.

కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలకు ప్రత్యేక కాంతి చేకూర్చారు.ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గురు పంచాయతీ

## కార్యదర్శుల సస్పెండ్

కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.వంగూరు మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి పంచాయతీకి చెందిన గ్రేడ్-×ఎ పంచాయతీ కార్యదర్శి పి.కిషన్,కొల్లాపూర్ మండలం పరిధిలోని సింగోటం గ్రామ పంచాయతీ గ్రేడ్-××× పంచాయతీ కార్యదర్శి పి.అర్జునయ్య, కొల్లాపూర్ మండల పరిధిలోని అంకిరావుపల్లి పంచాయతీకి చెందిన గ్రేడ్-××× పంచాయతీ కార్యదర్శి ఆర్.ప్రేమచంద్‌లను విధుల నుండి సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.అదేవిధంగా పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించిన వంగూరు,కొల్లాపూర్ మండలాల పంచాయతీ అధికారులకు షోకాస్ నోట్ జారీ చేసారు.

## అంబేద్కర్ దేశానికి చేసిన

## సేవలు అపారమైనవి



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారు దేశానికి చేసిన సేవలు అపారమైనవి, అమూల్యమైనవి. ఆయన కేవలం రాజ్యాంగ రచయిత మాత్రమే కాకుండా, సమానత్వ సమాజ నిర్మాణానికి జీవితాంతం పోరాడిన మహానుభావుడు.

అంబేద్కర్ గారు భారత రాజ్యాంగాన్ని రూపొందించి ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం అందేలా పునాది వేశారు. ముఖ్యంగా అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. సమాజంలో ఉన్న కుల వివక్షను నిర్మూలించడానికి ఆయన చేసిన పోరాటం గొప్పది. మహాడ్ చవ్దార్ ట్యాంక్ సత్యాగ్రహం వంటి ఉద్యమాల ద్వారా దళితులు సమాన హక్కులు సాధించడానికి ఆయన ముందుండి పోరాడారు.

అంబేద్కర్ గారి జీవితం మనకు ఒక గొప్ప సందేశం ఇస్తుంది ---

"విద్య పొందండి, సంఘటితమవండి, పోరాడండి" అనే ఆయన పిలుపు ప్రతి ఒక్కరికీ ప్రేరణ.అంబేద్కర్ గారు కేవలం ఒక వ్యక్తి కాదు...ఒక విప్లవం,ఒక ఆలోచన, ఒక మార్గదర్శక శక్తి.ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారా మాత్రమే నిజమైన సమానత్వ సమాజాన్ని నిర్మించగలం అనిమాట్లాడిన జిల్లా ఎస్పీ, కలెక్టర్,దళిత,రాజకీయ నాయకులు,ప్రముఖులు తెలిపారు.ఈ కార్యక్రమంలోఎస్సీ ఈడి ఖలీల్ ఎస్సి అసిస్టెంట్ ఎస్ సి డిడి, డిపిఆర్ఓ ఎంఎ రషీద్, డి.ఎస్.పి లింగయ్య,ఎస్సై వెంకటేశ్వర్లు,మున్సిపాలిటీ చైర్ పర్సన్ శ్వేత సత్త యాదవ్, అంబేద్కర్ జిల్లా జాతర కమిటీ అధ్యక్షులు యు. మహేష్,జాతర కమిటీ నాయకులు ఈశ్వరమ్మ,టి. హన్మంత్, మాధవ్, సోఫీ దళిత నాయకులు సూర్యకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు

**గండిడ్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):**

సాలార్ నగర్ గ్రామంలో అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అంబేద్కర్ జీవిత విశేషాలు, సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటాలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రజల్లో హక్కులపై అవగాహన పెంపొందించడంలో అంబేద్కర్ పాత్ర ఎంతో గొప్పదని వివరించారు.ఈ వేడుకల్లో గ్రామ యువకులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొని అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సంకల్పించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



# ఎస్ఎంఎ-1 వ్యాధితో 5 నెలల చిన్నారి ప్రాణపోరాటం

**-16 కోట్లు అవసరం పరుమల గ్రామ తల్లిదండ్రుల ఆవేదన**

**-గద్వాల జిల్లా కలెక్టర్ మీరే మమ్మల్ని ఆదుకోండి**



గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 14 :జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం పరిధిలోని పరుమల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందినది రమేష్--మౌనిక లకు పుట్టిన 5 నెలల చిన్నారి ప్రాణాల కోసం పోరాడుతోంది.ఈ చిన్నారి అత్యంత అరుదైన స్పైనల్ ముష్కులర్ ఆ ట్రోఫీ టైప్-1 (ఎస్ఎంఏ-1) అనే ప్రమాదకర వ్యాధితో బాధపడుతోంది.ఈ వ్యాధి వల్ల చిన్నారి శరీరంలోని కండరాలు రోజురోజుకూ బలహీనపడుతూ, జీవితం ప్రమాదంలో పడుతోంది.చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన ప్రత్యేకమైన ఇంజెక్షన్ చికిత్సకు సుమారు ?16 కోట్లు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు.సాధారణ కుటుంబానికి చెందిన రమేష్--మౌనిక దంపతులు ఈ భారీ మొత్తాన్ని సమకూర్చడం కష్టసాధ్యమైపోవడంతో గద్వాల జిల్లా కలెక్టర్ మీ




ద్వారా సీఎంకు తెలపాలని కోరుకుంటు మరియు దాతలు,ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు మరియు మంచి మనసున్న వారందరూ ముందుకు వచ్చి సహాయం చేయాలని చిన్నారి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు."మా బిడ్డను కాపాడండి మీ చిన్న సహాయం మా చిన్నారికి జీవం ఇస్తుంది అంటూ తల్లిదండ్రులు కన్నీటిపర్యంతమవుతున్నారుగ్రామస్థులు కూడా చిన్నారి చికిత్స కోసం సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.మా ఫోన్ పే నెంబర్ 8985801524. ఈ నెంబర్ కి ఎవరైనా ఫోన్ చేసి గాని మాతో మాట్లాడి సాయం చేయొచ్చు.

# ఎంపీ,మాజీ ఎమ్మెల్యే సమక్షంలో అంబేద్కర్ జయంతి వేడుకలు





**అలంపూర్ డివిజన్ ఎర్రవల్లి మండలం ప్రజా జ్యోతి ఏప్రిల్ 14:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని ఎర్రవల్లి చౌరస్తా వద్ద మంగళవారం భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్135 వ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ ఎం.పీ.మల్లురవి తో పాటు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ,అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, సమాజంలో సమానత్వం,న్యాయం కోసం ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని,విద్య, ఐక్యత,సంఘటిత శక్తి ద్వారా ముందుకు సాగాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ చైర్మెన్ నీలి శ్రీనివాస్, ఎర్రవల్లి మండల అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,పల్లె రాజు, జోగుల రవి,కొండపేట నరసింహ,శేఖర్, బలరాం,ఈరన్న మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం రచించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్


నాగర్ కర్నూల్ ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు బాబా సాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విలేకరులు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం అభినందనీయమన్నారు. భారతదేశ ప్రజలు భిన్నత్వంలో ఏకత్వం మై జీవనం కొనసాగాంచడానికి ప్రధాన కారణం బాబా సాహెబ్ రచించిన రాజ్యాంగంపల్లి సాధ్యమైందని వ్యాఖ్యానించారు. భారతదేశంలోని సబ్బండ కులాల ప్రజలు స్వేచ్ఛ గా జీవించే విధంగా పొందపరచిన రాజ్యాంగం లోని ఆర్టికల్స్ ప్రధానమని ఎల్ చందు నాయక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు చందు నాయక్, ఎలక్ట్రానిక్ మీడియా అచ్చంపేట అధ్యక్షుడు సుధాకర్, సాక్షి టీవీ ప్రతినిధి ఎండి జహంగీర్, టీవీ5 రిపోర్టర్ బాలకృష్ణ, టీవీ న్యూస్ ప్రతినిధి చందు, బిగ్ టీవీ ఛానల్ ప్రతినిధి రాఘవేందర్, ఈనాడు రిపోర్టర్ బాలీశ్వర్, సూర్య పేపర్ రిపోర్టర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ ఆశయాలు ఆచరించాలి : ఎమ్మెల్యే విజయుడు

**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్14:** అలంపూర్ నియోజకవర్గంలోని మానవపాడు మండల కేంద్రంలో బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరి జీవితానికి మార్గదర్శకం. సమానత్వం,న్యాయం కోసం ఆయన చూపిన దారిలో నడవడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే విజయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మల్దకల్ మండలంలో ఉచిత గాలికుంటు టీకాల శిబిరం నిర్వహణ



**మల్దకల్ ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):** జోగులాంబ గద్వాల జిల్లాలోని మల్దకల్ మండలంలోని బిజ్వారం గ్రామంలో మంగళవారం పశువులలో గాలికుంటు వ్యాధి నివారణకు ఉచిత టీకాల కార్యక్రమం నిర్వహించారు.ఈ శిబిరాన్ని సర్పంచ్ శైలజ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా పశు వైద్య అధికారి డా.ఉష మాట్లాడుతూ,గాలికుంటు వ్యాధి సోకిన పశువుల నోటిలో,గిట్టల మధ్య పుండ్లు రావడం,నోటి నుంచి చీము కారడం,మేత తినకపోవడం,జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు.కొన్నిసార్లు పశువులు మరణించే ప్రమాదం కూడా ఉందని చెప్పారు.అందువల్ల ఈ వ్యాధి నివారణకు ముందస్తుగా టీకాలు వేయించుకోవాలని రైతులకు సూచించారు.ఈ శిబిరంలో భాగంగా 32 గోవులకు మరియు 43 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.సర్పంచ్ శైలజ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పశుపోషకులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించి,వ్యాధుల నుంచి రక్షించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మధు,గోపాల్ మిత్రులు ఆంజనేయులు,దేవరాజ్,అలాగే పశుపోషకులు ప్రకాష్,సత్యరెడ్డి పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలే సమాజానికి దిక్సూచి



బాసు హనుమంతు నాయుడు

గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 14:జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో భారత రాజ్యాంగ శిల్పి బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గద్వాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ,రాజ్యాంగంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన మహానుభావుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు.బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.అంబేద్కర్ ఆశయాలే సమాజానికి దిక్సూచి అని,రాజ్యాంగ పరిరక్షణే ఆయనకు ఇచ్చే నిజమైన గౌరవమని తెలిపారు.ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని,ముఖ్యంగా యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి,జి. రాఘవేంద్ర రెడ్డి,సూర్య గౌడ్,పులిపాటి వెంకటేష్, చంటన్న,గువ్వల గోపాల్,మోహన్ యాదవ్,నరసింహులు, చిత్తారి కిరణ్,కమ్మరి రాము,శ్రీనివాస్ గౌడ్, గంజిపేట రాజు,భాస్కర్ యాదవ్,రాజు నాయుడు,ఈశ్వర్, కురవ పల్లయ్య, వెంకటేష్ నాయుడు, సోమశేఖర్ రెడ్డి,శేఖర్ నాయుడు,భరత్ సింహారెడ్డి,అవని శ్రీ, వీరేష్ గౌడ్,పూడూరు రఘు నాయుడు, కృష్ణారెడ్డి,రాము,ముని రెడ్డి,కృష్ణ,ముని మౌర్య, రాజగోపాల్,వెంకటేష్, ఆంజనేయులు,రవి, మాలిక్,పరశురాముడు, రంగస్వామి,వీరేష్, చాకలి శ్రీనివాసులు, మన్యం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పిఆర్‌టియు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి





**నారాయణపేట నియోజవర్గం ప్రతినిధి ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి)**

రాజ్యాంగబద్ధంగా , రాజ్యంగా నిర్మాత భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల మేరకు ఉపాధ్యాయ సమస్యలను సాధిద్దాం.

పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు వై. జనార్ధన్ రెడ్డి ఈరోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా పి ఆర్టియుటిఎస్ జిల్లా అధ్యక్షులువై. జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాజ్యాంగంలో ఇచ్చిన స్వేచ్ఛ సమానత్వం,ఆసరాగా చేసుకుని రాజ్యాంగానికి లోబడి రాబోయే కాలంలో పెద్ద మొత్తంలో ఉద్యమం ద్వారా సిపిఎస్ రద్దు,పిఆర్సి మిగిలిన ఉపాధ్యాయ సమస్యలను సాధిద్దామని సభ్యులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏం రఘువీర్ ఎం జనార్ధన్ దామరగిద్ద మండల ప్రధాన కార్యదర్శి రమేష్ ఉట్కూరు మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి రాష్ట్ర జిల్లా మండల కార్యవర్గ సభ్యులు భాను ప్రకాష్,శంబులింగం, ప్రకాష్,సత్యనారాయణ,నరేష్, శ్రీనివాస్, అబ్దుల్ గఫార్, అనిల్ కుమార్, విశ్వనాథ్, నర్సింగ్ రావు, ఫజల్, సీతారాములు, గోపాల కృష్ణ, భాగ్యరాజు, అరవింద్, బాలాజీ, శంకర్, తిప్పన, అశోక్, సాయిలు, వెంకటప్ప, శివ రాములు, విజయ్ కుమార్, బి. శ్రీనివాస్, మహేష్, లతీఫ్, ప్రసాద్, సత్య నారాయణ, తిమ్మారెడ్డి, సుదర్శన్, రాములు, మాణిక్యప్ప, నగేష్, కురుమూర్తి, శ్రీకాంత్, రవి కుమార్, సలాం, యూనుస్, శశిధర్ తాఖి,అధిక మొత్తంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..

## --అంబేద్కర్ కు నివాళులు అర్పించిన -టిపిసిసి సభ్యులు చిట్టెం.అభిజయ్ రెడ్డి.





**నారాయణపేట నియోజవర్గం ప్రతినిధి ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి)**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్‌లో మరియు అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహనికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిపిసిసి సభ్యులు చిట్టెం. అభిజయ్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చిట్టెం.అభిజయ్ రెడ్డి మాట్లాడుతూ,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారు భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహనీయుడని పేర్కొన్నారు.సమాజంలోని అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు.అంబేద్కర్ గారి ఆలోచనలు నేటికీ ఎంతో స్ఫూర్తిదయాకమని, అంబేద్కర్ చూపిన సమానత్వం,సామాజిక న్యాయం వంటి విలువలు నేటి సమాజంలో స్థిరపడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.యువత ఆయన చూపిన మార్గంలో నడిచి సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి మాత్రమే చెందిన నాయకుడు కాదని,యావత్ భారతదేశానికి గర్వకారణమని పేర్కొన్నారు.ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని మనకు అందించి, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన వేసిన పునాది అపారమని తెలిపారు.అట్టడుగు వర్గాలకు రాజకీయ అధికారం దక్కాలన్న అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నో దళిత, వెనుకబడిన వర్గాల నాయకులను దేశ అత్యున్నత పదవుల్లో నిలబెట్టిందని తెలిపారు.ప్రస్తుతం రాజ్యాంగ విలువలు సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో,అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగాన్ని కాపాడుతూ దేశ సమగ్రతను రక్షించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ భుజానికెత్తుకుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి,వైస్ చైర్మన్ కోణంగేరి హన్మంతు,పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం,అంబెద్కర్ జాతర జిల్లా అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ యు.మహేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల. మధుసూదన్ రెడ్డి,సీనియర్ నాయకులు మనోహర్ గౌడ్,సరాఫ్ నాగరాజు,సతీష్ గౌడ్ బండి.శివరాం రెడ్డి,పళ్ళ అనిల్,ఆర్టివో బోర్డు జిల్లా డైరెక్టర్ పోషల్ రాజేష్,మార్కెట్ డైరెక్టర్ బోయ.శరణప్ప,మున్సిపల్ కౌన్సిలర్లు రాజేష్ ఘాట్,గొల్లరవి,కుర్వ మనోజ్,వెంకటేష్ గౌడ్,మసి పవన్, సిద్ధన్ లక్ష్మణ్,అఖిల్ రెడ్డి,మాజీద్ పాషా,అలెనూర్ వినోద్,బోయ రమేష్,మహిళా నాయకులు ఈశ్వరమ్మ,వెంకటేష్,న్యాయవాదులు రాజేశ్వర్ గౌడ్,శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా పెద్దపల్లి గ్రామంలో ఘన నివాళులు

**మల్దకల్ ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి)**

:అంబేద్కర్ 135వ,జయంతి సందర్భంగా గద్వాల జిల్లా మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి,ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులు,పంచాయతీ కార్యదర్శి కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ప్రస్తుత విద్యా సంవత్సరంలో గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభతో ఉత్తీర్ణత సాధించిన వారిని సన్మానించి, గ్రామస్థుల సమక్షంలో అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే భారతదేశం నేడు ఆదర్శ దేశంగా నిలుస్తోందని పేర్కొన్నారు.దళితుల హక్కుల కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేసి,వారికి సమాన హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని రూపొందించారని



కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి నీ పురస్కరించుకొని ఆర్థిక సమానతలు లేని సమ సమాజ సమానత్వం కై పాటుపడదాం.



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి)**

ఈరోజు కోటకొండ గ్రామంలోని సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహం ముందు అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పిస్తూ.. కోటకొండ గ్రామ కార్యదర్శి దస్తప్ప డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జి మల్లేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భాను ప్రసాద్ పాలమూరు యూనివర్సిటీ ఆంజనేయులు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఈ దేశంలో లౌకిక సామరస్యాన్ని సోదర సౌభ్రాతృత్వాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు వస్తున్న మనువాద మనస్మృతి తగలబెట్టిన అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగిస్తూ కులమతం లేని వెనుకబడిన ఆర్థిక అన్నగారిక ప్రజల ఆశాజ్యోతి మేధావి సంఘసంస్కర్త ఆలోచన విధానం కొనసాగించాలని నేటికీ ఈ దేశంలో కులమత పునాదులపై ప్రజల జీవన విధానం కొనసాగుతున్నది వీటికి వ్యతిరేకంగా అంబేద్కర్ సూచించిన సమసమాజ నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఈ కార్యక్రమంలో భాగస్వాములైన గ్రామ ప్రజలు విద్యార్థి యువజన కార్మిక వర్గ శ్రామిక ప్రజానీకం ఎం యాదప్ప భీమేష్ ఏం దస్తప్ప శ్రీధర్ దాసరి బాలప్ప దాసరి ధనుంజయ ఎం వెంకటేష్ తదితర ప్రజలు నాయకులు అధికారులు జరిగింది.

# కొప్పునూర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు...

## ఘనంగా నివాళులు అర్పించిన.హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి

**చిన్నంబావి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ పభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి పురస్కరించుకొని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా అయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ –భారత రాజ్యాంగ నిర్మాణంలో ప్రముఖుడైన అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 న మధ్యప్రదేశ్ లోని మహు అనే గ్రామంలో రాంజీ మాలోజి సక్పాల్,భీమా బాయి అనే పుణ్య దంపతులకు చివరి సంతానంగా జన్మించారు.ఆయన ఒకవైపు అంటరానితనం,సామాజిక వివక్షతను ఎదురుకుంటూనే కొలంబియా యూనివర్సిటీ,లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి డాక్టర్ పట్టాలు పొందారు.సమాజంలో అనాదిగా పాతుకుపోయిన అంటరానితనం,కుల నిర్మూలన కోసం “బహిస్కృత హితకారిణి”సభ 1924 లో స్థాపించి,దళితుల హక్కుల కోసం ముక్నాయక్ అనే పత్రిక స్థాపించి దళితులలో చైతన్యం నింపారు.రాజ్యాంగ ముసాయిదా కమిటీకి ప్రెసిడెంట్ అయ్యి భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు.అంబేద్కరిజం అనేది కేవలం ఒక సిద్ధాంతం మాత్రమే కాదు.అది జీవన మార్గం.నిరంతరం సాగే ప్రయాణం.చదువు,తెలుసుకో,చైతన్యులు కండి,అవసరం అయితే నిలదీయి,సమీకరించు అని ఆయన చెప్పిన పదాల వెనుక లోతయిన తాత్విక అర్థం ఉంది.చివరిదశలో 1956 లో బౌద్ధమతం స్వీకరించి,అదే సంవత్సరం డిసెంబర్ 6 న ఢిల్లీలో మరణించారు.అంటరానితనం అనేది ఇప్పటికి మనం అక్కడక్కడ చూస్తూనే ఉన్నామంటే ఆ కాలంలో ఎలా ఉందేదో ఊహించుకోవచ్చు.అలాంటి కుల వివక్షకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన అయన జయంతిని “సమానత్వ దినోత్సవం’గా కూడా జరుపుకుంటారు అన్నారు.అనంతరం హాస్టల్ విద్యార్థులకు మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి,విద్యార్థులు,దళిత ప్రజలు,నాయకులు,వర్కర్స్ నరేష్,గోవిందు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**కొల్లాపూర్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ పట్టణ కేంద్ర పరిధిలో ఉన్న బాబు జగజీవన్ రావ్ విగ్రహం దగ్గర అంబేద్కర్ 135వ సందర్భంగా వారి చిత్రపటాన్ని పెట్టి పూలమాలలతో సమర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు,అదేవిధంగా ప్రభుత్వ హాస్పిటల్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలను సమర్పించింది మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. అంబేద్కర్ వారసులు ఘనంగా వేడుకలను అంబేద్కర్ జయంతి జై భీమ్ జయంతి అని కూడా ఈ జయంతిని గౌరవించే విధముగా పిలుస్తారు.ఇది భారతీయ రాజకీయవేత మరియు సంఘసంస్కర్త అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్ఞాపకార్థం ఏప్రిల్ 14న జరుపుకుంటారు. 1891 సంవత్సరం ఏప్రిల్ 14న అంబేద్కర్ జన్మించారు. జై భీమ్అనగా జ్ఞానం వర్ధిల్లాలిజ్ఞానానికి,త్యాగానికి, పోరాటానికి ముఖ్యంగా ఆయన అనుభవించిన. జాతి వివక్షత వల్ల ఆయన ఎదురుకున్న అవమానం వల్ల ఆయనలా ఎవ్వరు ఇబ్బంది పడకూడదు అనే సంకల్పంతో, ఆ నాడు కష్టపడి నేడు దేశ ప్రజలు అందరికి వారికు హక్కులు భారత రాజ్యాంగం ద్వారా నిర్మించిన గొప్ప ప్రపంచం మేధావి అయినా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన లా చదవకపోయినా కనీసం అయన కల్పించిన హక్కులు, నైతిక విలువులు ఈ దేశం ప్రతీ పౌరుడు తెలుసుకోవాలి. దానికి చదువు ఒక్కటే మార్గం ఆయనే ఒక ఆదర్శం, భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించి ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. అన్నదారిలో వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడి సమాజంలో సమానత్వం న్యాయం స్వేచ్ఛ అనే విలువలు స్థాపించిన మహానుభావులు, భారతదేశంలోని బడుగు బలహీన అణగారిన దళిత అంటరానితనం వలె వివక్షత కోసం అలుపెరుగని పోరాట యోధుడు దళిత కులములో విరబూసిన రత్నం. యావత్ భారతదేశం లోనే అనాధారైన పేదల జీవితాల్లో వెలుగు నింపిన గొప్ప మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. భారతదేశానికి రాజ్యాంగం నిర్మించడానికి రాజ్యాంగ కమిటీలో భారత స్వతంత్ర పోరాట యోధులతో కలిపి 292 మంది సభ్యులను రాజ్యాంగ కమిటీగా నియమించారు. అప్పట్లో రాజ్యాంగ కమిటీ చైర్మన్గా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ను నియమించారు, 18 సంవత్సరాల వయసు పూర్తి అయినటువంటి ప్రతి ఒక్కరికి కులమత తేడా లేకుండా భారతీయులందరూ ఓటు హక్కును కల్పించిన మహిళా రిజర్వేషన్ భారత రాజ్యాంగంలో నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. కార్యక్రమంలో. రాజకీయ ఆల్ పార్టీల ప్రజా ప్రతినిధులు రాజకీయ నేతలు మాదిగ వారసులు దళిత బిడ్డలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 135వ,జయంతి వేడుకలు










**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)**

భారత రాజ్యాంగ శిల్పి సామజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలు,ప్రభుత్వ కార్యాలయాలు,కుల సంఘాలు,అంగన్ వాడి కేంద్రాలలో అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగానివాళులు అర్పించి అంబేద్కర్జయంతిని నిర్వహించారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పోరాడిన మహోన్నత నాయకుడని అంబేద్కర్ చూపిన మార్గం ప్రతి ఒక్కరికి ఆదర్శ ప్రాయమని పేర్కొన్నారు.అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కులవివక్ష నిర్ములనచేసి సోదర భావాన్ని పెంపోదించాలని,అంబెడ్కర్ కల్పించిన ఓటు హక్కును బాధ్యతాయుతంగావినియోగించుకొని అభివృద్ధి చేసే నాయకులను ఎన్నుకొని ప్రజాస్వామ్యంని కాపాడాలని అన్నారు.

## సామాజిక న్యాయ కోవిధుడు అంబేద్కర్.

### -రాజేందర్ గౌడ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)**

మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు జిల్లా సంక్షేమ అధికారి రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన సేవలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమన్నారు.అలాగే భారత రాజ్యాంగ నిర్మాతగా, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత నాయకుడు,ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ నర్సింహులు, జెండర్ స్పెషలిస్టులు నర్సిములు, అనిత, భారతి, జిల్లా అథ్లెటిక్స్ సెక్రటరీ రమణ, వ్యాయామ ఉపాధ్యాయులు , శ్రీధర్ గౌడ్, అక్తర్ పాషా, హన్మంతు, శాంత నంద, కళాకారులు రవిశంకర్, రంగన్న, గణేష్ పాల్గొన్నారు.



## పోల్కంపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు



**ఏప్రిల్ 14 వంగూర్ (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా పోల్కంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ గారి చిత్రపటానికి పూల మాలలతో నివాళులు అర్పించిన సర్పంచ్ అంకు నారమ్మ.ఉప సర్పంచ్ మీసాల అరుణ పరశురాములు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ సుధా, వార్డ్ మెంబర్స్,మందుల మహేష్, కోరడ రాము, అంకు సురేందర్,సతీష్ రెడ్డి,జూపల్లి చిన్న జంగయ్య,నరేందర్ గౌడ్,భోజరాజు కాశీనాథం,గుంటి జంగయ్య,సల్వాది రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెంట్లవెల్లి గ్రామపంచాయతీలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**కొల్లాపూర్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండల గ్రామపంచాయతీ లో సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల లో వేసి అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. 1891 సంవత్సరం ఏప్రిల్ 14 న మహనీయుడూ అంబేద్కర్ జన్మించారు అంబేద్కర్ ఎన్నో అవమానాలు ఎదుర్కొని కష్టపడి భారత రాజ్యాంగాన్ని నిర్మించారు ఈరోజు అందరూ అన్న ఆయన రాసిన రాజ్యాంగ పలాలను అనుభవిస్తున్నారు, భారత రాజ్యాంగాన్ని ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిన మహనీయుడు మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. దళిత అంటరానితనం వల్లే వివక్ష కోసం అలుపెరుగని పోరాట యోధుడు దళిత కులంలో విరబూసిన రత్నం బాబాసాహెబ్ అంబేద్కర్ అని వివరించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంధ్యారాణి, బిఆర్ఎస్ పార్టీ మం వర్కింగ్ ప్రెసిడెంట్ఉస్త్రజూ మెంబెర్ గోవు రాజు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్ వార్డు మెంబెర్స్ కొత్తపేట కురుమూర్తి,ఖలీల్,సునీత, బి. చిట్టెమ్మ,బోడ శ్రీలత, శేషి నాయుడు, తుపాకుల సురేష్, సయ్యద్ పాషా,బీజేవైఎం జిల్లా నాయకులు భరత్ చంద్ర గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాలుగోన్నారు.

**కెవిపిఎస్ ఆధ్వర్యంలో**

అంబేద్కర్ జయంతి 135వ జయంతి వేడుకలు కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ హనుమంతు మాట్లాడుతూ. ఏప్రిల్ మాసాన్ని మహనీయుల మా సంఘ ప్రకటించాలని కులరహిత సమాజంగా ఉండాలని ఆయన అన్నారు. సిఐటియు మండల కార్యదర్శి శివలింగం గోపాల తరుణ్ మంజునాథ్ భాను ప్రకాష్ గ్రామపంచాయతీ వర్కర్స్ మండల అధ్యక్షులు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలి

**అలంపూర్ డివిజన్ ఎర్రవల్లి మండలం (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 14:** 10వ బెటాలియన్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ ఎం. జయరాజు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు ఘటించారు.ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ,అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు అపారమని, ఆయన సామాజిక న్యాయం,సమానత్వం, విద్యా విస్తరణ కోసం చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు.సమాజంలో ఉన్న అన్యాయాలు, అసమానతలు తొలగించడానికి ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు.అలాగే అధికారులు మరియు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కేవలం స్మరించుకోవడం మాత్రమే కాకుండా, వాటిని ఆచరణలో పెట్టడం మన బాధ్యత. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ మన వంతుగా సమాజ అభివృద్ధికి కృషి చేయాలి అని సూచించారు.

అదేవిధంగా మహిళలకు మరియు పిల్లలకు సమాజంలో గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందని,మహిళా సాధికారత సమాజ పురోగతికి ముఖ్యమైన అంశమని చెప్పారు. విద్య ఒక్కటే సమాజ మార్పుకు శక్తివంతమైన సాధనం.ప్రతి కుటుంబం తమ పిల్లలకు, ముఖ్యంగా బాలికలకు తప్పనిసరిగా



విద్యను అందించాలి అని అన్నారు.అదేవిధంగా అంబేద్కర్ మూడు ప్రధానసూత్రాలు చదువు, చైతన్యం, సంఘటితం ప్రతి ఒక్కరు జీవితంలో పాటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా రిజర్వు ఇన్స్పెక్టర్లు ధర్మారావు, నరసింహారాజు,రాజేశం, శ్రీనివాసులు రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు లక్ష్మణ్, నిరంజన్ రెడ్డి, ప్రసన్నకుమార్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో అంబేద్కర్ జయంతి వేడుకలు

## -60మంది సానిటరీ సిబ్బందికి చీరల పంపిణీ





**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)**

డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ 135వ, జయంతిసందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో భారత రాజ్యాంగ శిల్పి డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి,ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్. ఉషారాణి,ఆర్థోపెడిక్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ శేఖర్, డాక్టర్,అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దిన మహనీయుడని,లా సమానత్వం,సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సూపర్డెంట్ ఉషారాణి మాట్లాడుతూ ఆస్పత్రిలోని ప్రతి సిబ్బంది కుటుంబంలా వ్యవహరించి జిల్లా ప్రజలకు సేవలు అందించాలన్నారు. ఆర్థోపెడిక్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ వి. శేఖర్ స్వంత ఖర్చులతో లక్ష రూపాయల విలువగల చీరలను 60మంది శానిటరీ మహిళలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డా.సూర్యనారాయణ, ప్రొఫెసర్ డాక్టర్ సుప్రియ,మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర,వైస్ చైర్మన్ బాదం రమేష్,వైద్యులు డాక్టర్ ప్రశాంత్,డాక్టర్ రోహిత్,ఏ.డి.వసంత్ కుమార్,పర్యవేక్షకులు గాలిబ్,హెడ్ నర్సులు,నర్సింగ్ అధికారులు,స్థానిక కౌన్సిలర్లు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నర్వ లో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



## పాల్గొన్న అఖిలపక్ష నాయకులు

**నర్వ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం ఉదయం భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 35వ జయంతి ఉత్సవాలను, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు దండు అయ్యప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ముందుగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం ఆయా పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, ఈ సందర్భంగా పలువురు, మాట్లాడుతూ అంబేద్కర్ గురించి ఉపన్యాసాలు ఇచ్చారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హనుమంత రెడ్డి ఉపసర్పంచ్ దండు అజయ్, పబ్బతి రమేష్, రాంపూర్ గ్రామ సర్పంచ్ నాగరాజు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్, గ్రామ మాజీ సర్పంచ్లు డాక్టర్ వెంకటేశ్వరరావు, పెద్దింటి సంధ్యా ఆంజనేయులు, కుల సంఘాల నాయకులు గడ్డం నరసింహులు, సుధీర్ గొల్ల ఎల్లప్ప, డ్రైవర్ బుచ్చన్న, గుడిసె వెంకటయ్య, శరణప్ప, ఆత్మకూరు మార్కెటింగ్ వైస్ చైర్మన్ డి కృష్ణారెడ్డి, పాండురంగయ్య, పుత్ర సేన, కురుమూర్తి, నరేందర్ రెడ్డి రామాంజనేయులు, ఎం బొజ్జన్న, తదితరులు పాల్గొన్నారు,



## క్యాన్సర్ బాధిత చేనేత కార్మికుడికి ఆర్థిక సహాయం



**గద్వాల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):**

గద్వాల జిల్లా కేంద్రం లోని రాఘవేంద్ర కాలనీకి చెందిన జయరాములు (65),తండ్రి నర్సప్ప,చేనేత కార్మికుడిగా మగ్గం నేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు.ఇటీవల ఆయనకు క్యాన్సర్ నాల్గవ దశలో ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ వ్యాధి నిర్ధారణ కోసం పలువురు ఆసుపత్రులు తిరిగిన ఆయనకు చివరికి హైదరాబాద్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో వ్యాధి నిర్ధారణ అయింది.దీర్ఘకాలంగా ఆసుపత్రుల చుట్టూ తిరగడంతో పెద్ద మొత్తంలో ఖర్చు కావడంతో పాటు,అనారోగ్యం కారణంగా తన వృత్తి కూడా ఆగిపోవడంతో కుటుంబ పోషణ కష్టంగా మారింది.ప్రస్తుతం చికిత్స కోసం కూడా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.ఈ పరిస్థితిలో సోషల్ రెస్పాన్సిబిలిటీ టీమ్‌ను సహాయం కోసం సంప్రదించగా,వారు స్పందించి రూ.34,000 ఆర్థిక సహాయాన్ని చందు,మురళి సాయి,బెంజిమాన్, అశోక్ చేతుల మీదుగా అందజేశారు.

## గోపాల్ దీన్నేలో ఘనంగా డా. బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**అలంపూర్ డివిజన్ ఇటిక్యాల మండలం (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 14:**

అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం గోపాల్ దీన్నే గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ముందుగా అంబేద్కర్ కట్ట దగ్గర,గ్రామ పంచాయతీ దగ్గర అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో యువత పాల్గొని వారు మాట్లాడుతూ,యువత అంబేద్కర్ ఆశయాలు, సమానత్వం,సామాజిక న్యాయం గురించి వివరించారు.దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, యువత ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ పెద్దలు,యువకులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆర్థిక చేయూత

**కొల్లాపూర్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ నియోజకవర్గం పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలోని ఎస్సీ మాదిగ కాలనీకి చెందిన వకీల్ పెంటయ్య కుమారుడు గోపాల్ కు కిడ్నీ ఆపరేషన్ అయినందున వారి ఆర్థిక స్థితిగతులను అర్థం చేసుకొని వారి కుటుంబానికి అండగా ఉండాలన్న విశ్వాసంతో కాలనీకి చెందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కమిటీ తరపున మంగళవారం బాధిత గోపాల్ కు 8170/- రూపాయలను ఆర్థికంగా అందజేశారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ సాటి మనిషికి అండగా భరోసాగా నిలబడాలని ప్రతి ఒక్కరూ సమస్య ఉన్నప్పుడే ఆదుకోవాలని తెలిపారు. కాలనీలోని ఎవరికైనా సమస్య వచ్చిన కమిటీ తరపున ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కాలనీ యువకులు పెద్దలు పాల్గొన్నారు



# రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్ పరిశీలన

**-సీఐ రాంలాల్ రాథోడ్**

**-ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ప్రతిజ్ఞ చేయించిన సీఐ**





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** : నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతపై అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు మరియు పోలీస్ శాఖ అధికారులు కలిసి రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో రోడ్డు భద్రతపై బాధ్యతాయుత దృక్పథం పెంపొందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది అని తెలిపారు. ఈ సందర్భంగా మఖ్తల్ సీఐ రాంలాల్ రాథోడ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ముఖ్యంగా వాహనదారులు డిఫెన్స్ డ్రైవింగ్‌ను అలవాటు చేసుకోవాలని, ఇది ప్రమాదాలను ముందుగానే అంచనా వేసి నివారించేందుకు సహాయపడుతుందని వివరించారు.అలాగే, రెండు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించాలి అని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణమని హెచ్చరించారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు సూచనలను ఖచ్చితంగా పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 167 జాతీయ ప్రధాన రహదారి పై ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 16 ప్రమాద ప్రాంతాలను గుర్తించి, వాటిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. ముఖ్యంగా మక్తల్ పరిధిలోని చందాపూర్ గేట్, దండు ఎక్స్ రోడ్, మాగనూరు నల్లగట్టు మారెమ్మ రోడ్డు, గుడ్డెబ్బలూరు రోడ్డు, టై రోడ్ జంక్షన్, కృష్ణ బ్రిడ్జి చెక్‌పోస్ట్ ప్రాంతాలను పరిశీలించారు.
ఈ బ్లాక్ స్పాట్స్ వద్ద రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి హైవే అథారిటీ మరియు రోడ్డు భద్రతా అధికారులతో కలిసి సంయుక్తంగా పరిశీలనలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రమాదాలను తగ్గించేందుకు అవసరమైన హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, రిఫ్లెక్టర్లు, సిగ్నలింగ్ వ్యవస్థలు వంటి చర్యలను అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల సహకారం అత్యంత అవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తేనే ప్రమాదాలను పూర్తిగా తగ్గించవచ్చని సీఐ రామ్ లాల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎస్ఐ భాగ్య లక్ష్మి రెడ్డి, హైవే అథారిటీ, రోడ్డు భద్రత అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కులే సామాన్య ప్రజలకు ఆయుధాలు

**-సయ్యద్ అమీర్**

**-బీఎస్పీ ఆవిర్భావ వేడుకల్లో కార్యకర్తలకు పిలుపు**



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన హక్కులే సామాన్య ప్రజలకు శక్తివంతమైన ఆయుధాలుగా మారాయని చేవెళ్ల బీఎస్పీ పార్లమెంట్ ఇంచార్జ్ సయ్యద్ అమీర్ పేర్కొన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని నేషనల్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన బీఎస్పీ ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.దేశంలోని ప్రతి పౌరుడు రాజ్యాంగానికి కట్టుబడి పనిచేయాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. బీఎస్పీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకత్వం ఇచ్చిన ఆదేశాలను కార్యకర్తలు కచ్చితంగా పాటించి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి నాయకుడికి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు.ఇతర పార్టీల ప్రలోభాలకు లోనుకాకుండా నిబద్ధతతో పనిచేసే వారికి బీఎస్పీలో సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. రాష్ట్రంలో బీఎస్పీ పార్టీపై ప్రజల్లో అవగాహన పెరుగుతోందని, ఉత్తరప్రదేశ్‌లో ఉన్న ఆదరణ మాదిరిగానే భవిష్యత్తులో ఇక్కడ కూడా పార్టీ బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ చక్రవర్తి ముదిరాజ్, సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు రామచంద్రయ్య, వివిధ జిల్లాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యాంగ రక్షణే మనందరి బాధ్యత

**ఏపీఓ ధనుంజయ రాజు**



**చిన్నంబావి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)**
వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలోని కొప్పునూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫీల్డ్ అసిస్టెంట్ కత్తి కురుమూర్తి ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీఓ ధనుంజయ రాజు మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి మార్గదర్శకుడిగా నిలిచారని, సామాజిక అసమానతలను తొలగించి ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యను సాధించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్ కత్తి కురుమూర్తి మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని పేర్కొన్నారు. కూలీల హక్కుల కోసం రాజ్యాంగబద్ధ మార్గాలను చూపించిన మహానుభావుడని తెలిపారు. అంబేద్కర్ చూపిన బాటలో నడవడమే ఆయనకు నిజమైన నివాళి అని, ఉపాధి కూలీల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు.



# ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడికి దేవని రమేష్ మాదిగ సన్మానం



**చిన్నంబావి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)**
భారత రత్న, ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఘన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ్ సురభి చేత సామాజిక సేవలో విశేష కృషి చేస్తున్న దళిత ఉద్యమకారుడు, ఎంఆర్పీఎస్ చిన్నంబావి మండల అధ్యక్షులు దేవని రమేష్ మాదిగను "దళిత రత్న" అవార్డుతో సత్కరించారు.కార్యక్రమంలో భాగంగా రమేష్ మాదిగకు మెమెంటో మరియు శాలువ అందజేసి ఘనంగా సన్మానించారు. దళితుల అభ్యున్నతికి ఆయన చేస్తున్న సేవలను ప్రశంసించిన అధికారులు, భవిష్యత్తులో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ దగ్గర ప్రతిజ్ఞ



**గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 14:**
పూడూరు గ్రామం గద్వాల మండలం జోగులాంబ గద్వాల జిల్లా లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ సమానత్వం, న్యాయం కోసం కట్టుబడి పనిచేస్తామని గ్రామ పెద్దలు యువకులు ప్రతిజ్ఞ చేశారు.
అనంతరం గ్రామస్తులకు అంబేద్కర్ భావజాలాన్ని పరిచయం చేసే పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన మార్గం సమాజ అభివృద్ధికి మార్గదర్శకమని ప్రతి ఒక్కరూ విద్య,ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి అంబేద్కర్ సిద్ధాంతాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,అంబేద్కర్ సంఘ కమిటీ వారు గ్రామ పెద్దలు యువకులు,పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ జయంతిని విజయవంతంగా చేయడం జరిగింది.

## ఉపాధ్యాయుడి కళారూపం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)**
నారాయణపేట జిల్లా జాజాపూర్ గ్రామానికి చెందిన కంగలి వెంకటేష్ అను చిత్రకళ ఉపాధ్యాయుడు ( జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో డ్రాయింగ్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు )అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ప్రత్యేక ఆకర్షణగా తనదైన శైలిలో అంబేద్కర్ చిత్రాలను నిర్మిస్తున్నాడు, అందులో భాగంగా ఈరోజు అంబేద్కర్ జయంతి సందర్భంగా కూరగాయలతో అంబేద్కర్ చిత్రాన్ని నిర్మించాడు,తనలోని కళారంగాన్ని చాటుకుంటున్నాడు, వెంకటేష్ ప్రతిభను చూసి గ్రామ ప్రజలు ఉపాధ్యాయులు అభినందించారు,

# ప్రపంచ దేశాలు గర్వించే.. మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్..!

**– ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**





**అచ్చంపేట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)**

ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం రచించి, ప్రపంచంలోనే మేధావిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన్ననలు పొందార ని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. మంగళవారం అంబేద్కర్ 135 వ జయంతి నీ పురస్కరించుకొని, అంబేద్కర్ చౌరస్తా వద్ద మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్, అంబేద్కర్ సంఘం నాయకుడు శ్రీశైలం తో కలిసి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభకు అధ్యక్షత అంబేద్కర్ సంఘం నాయకుడు శ్రీశైలం వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరై, ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ భారతదేశానికి రూపకల్పన చేసిన మహనీయుడు అని ఎన్నో అవమానాల సైతం భరించి, తను అనుకున్న సంకల్పాన్ని చేదించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటరాని వారుగా పరిగణించబడే పేద కుటుంబంలో జన్మించి, సమాజంలో ఎన్నో అసహనాలు, ఎన్నో రుగ్మతలను ఛేదించి స్వయంకృషితో పైకి ఎదిగిన నాయకుడు అంబేద్కర్ అని కొనియాడారు. కాగా సమాజంలోని ఉన్నత అధికార హోదాలు, ధనార్జన ఆయన కాళ్ళకు బేడీలు వేయలేకపోయాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. అదేవిధంగా తను నచ్చిన సిద్ధాంతాల కొరకు ఉన్నత మంత్రి పదవులు సైతం తూనాప్రాయంగా చేదించి, తన జీవితాన్ని దళిత జాతుల ఉన్నతకి అంకితం చేసిన మహనీయుడు మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వల్లే నేను ఈరోజు ఎమ్మెల్యే అయ్యానని ఎమ్మెల్యే వంశీకృష్ణ స్పష్టం చేశారు. దీంతోపాటు సమాజంలో సబ్బండ కులాలు భిన్నత్వంలో ఏకత్వంమై జీవించే విధంగా రాజ్యాంగంలో ఎన్నో ఆర్టికల్స్ పొందాపరిచారని ఎమ్మెల్యే వంశీకృష్ణ వ్యాఖ్యానించారు. ఈరోజు ఆయన రచించిన రాజ్యాంగం వల్లే భారత దేశంలోని 140 కోట్ల జనాభా స్వేచ్ఛ వాయువు పిలుస్తూ, ఎలాంటి భయాలు లేకుండా జీవనం కొనసాగిస్తున్నారంటే.. రాజ్యాంగం రచించిన అంబేద్కర్ కి సాధ్యమైందని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్క యువత అంబేద్కర్ ఆశయాలను అందిపుచ్చుకొని, ఆయన ఆశయాలను సమాజంలో కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భోజన కార్యక్రమంలో నాయకులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సీనియర్ నాయకుడు లాయర్ రాజేందర్, మాజీ ఎంపీపీ రామనాథం, బీసీ నేత కాశన్న యాదవ్, మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, అంబేద్కర్ కుల సంఘాల నాయకుడు శ్రీశైలం, ఆనంద్, విజయ్ అన్ని కులాల సంఘాల నాయకులు మేధావులు తదితరులు పాల్గొన్నారు

# మండల స్థాయి కార్యక్రమాలపై సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలి

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

**'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' ఏర్పాట్లపై వెబెక్స్ సమీక్ష సమావేశం**




**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 16న నిర్వహించనున్న మండల స్థాయి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలతో వెబెక్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన ఆయన, ప్రతి మండలంలో కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమగ్ర ప్రణాళికతో పని చేస్తే కార్యక్రమం విజయవంతంగా సాగుతుందని పేర్కొన్నారు. అదనంగా, కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ప్రామాణిక కార్యాచరణ విధానాలు పై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. కార్యక్రమం పారదర్శకంగా, సమన్వయంతో జరగాలని, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సహకారంతో పనిచేయాలని ఆదేశించారు.

## అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

**– పోస్టర్లు విడుదల చేసిన అదనపు కలెక్టర్**

**– అగ్నిమాపక యంత్ర వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శన**



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అగ్నిమాపక అధికారి అదనపు కలెక్టర్‌కు అగ్నిమాపక యంత్రాన్ని వినియోగించే విధానంపై ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చారు. అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యంత్రాల వినియోగంపై వివరించారు. ప్రజల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంపొందించడం, అప్రమత్తత కల్పించడం అగ్నిమాపక వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**– రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ**

**–ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అవగాహన కార్యక్రమం**

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ జానకి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మేయర్ జి. మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ "రోడ్డు భద్రత నియమాలు పాటించండి -- సురక్షితంగా గమ్యాన్ని చేరండి" అనే నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో యెన్నం శ్రీనివాస రెడ్డి, ఖుష్బూ గుప్తా, ఎస్పీ డి. జానకి, మేయర్ జి. మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, ఒబేదుల్లా



కొత్వాల్, జిల్లా రవాణా అధికారి రఘు తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ, ప్రజల్లో సామాజిక బాధ్యతతో పాటు రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని నేతలు ఈ సందర్భంగా వెల్లడించారు.

## చలివేంద్రం ప్రారంభం

**చౌదర్పల్లి, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

అంబేద్కర్ జయంతి సందర్భంగా మహమ్మదాబాద్ మండలం చౌదర్పల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం ప్రయాణికులు, వాహనదారుల కోసం త్రాగునీటి సౌకర్యార్థం చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి కాలంలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో సేవాభావాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనూష సతీష్ రెడ్డి, మండల ఓబీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హెచ్. ముకుందం, వేణుగోపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



# మహమ్మదాబాద్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**"విద్య, ఉద్యమం, సంఘటితం" నినాదంతో నేతల పిలుపు**

**మహమ్మదాబాద్, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి )**

భారత రాజ్యాంగ నిర్మాత డా. భీమ్ రావు అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మహమ్మదాబాద్ మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. "విద్య, ఉద్యమం, సంఘటితం" అనే నినాదంతో భావితరాలకు దిశానిర్దేశం చేసిన మహనీయుడిగా అంబేద్కర్‌ను ఈ సందర్భంగా కొనియాడారు.

ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు రాములు మాట్లాడుతూ అంబేద్కర్ కలలు కన్న సమానత్వ సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా మాట్లాడుతూ "నేను కొలిచేది మనిషిని, మనిషిగా చూసే సమాజాన్ని" అనే భావజాలాన్ని చాటిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొంటూ ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామ్ లాల్, ఉప సర్పంచ్ పవన్ కుమార్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అనంతయ్య, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు రహీమ్, బీజేపీ నాయకులు వేణు గౌడ్, మండల అధ్యక్షుడు కురువ కృష్ణ, తెరాస నాయకులు జోగు శ్రీనివాస్, గండీడ్ మండల ఎంఆర్పీఎస్ ఇంచార్జ్ దానకారి సురేష్, అంబేద్కర్ సంఘం సభ్యులు రుద్రారం వెంకటేష్, మొకర్లాబాద్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. పోలీస్ అధికారులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు



# ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత

## ఎస్సై రామన్ గౌడ్

**చిన్నంబావి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామంలో 'అరైవ్-అలైవ్' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎస్ఐ రామన్ గౌడ్ తెలిపారు. ఇంటి నుంచి బయలుదేరిన ప్రతి వ్యక్తి సురక్షితంగా తిరిగి ఇంటికి చేరుకోవాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామన్ గౌడ్ ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం గ్రామ సర్పంచ్ కేతపాక జయమ్మ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించాలన్నారు. అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని, వేగ నియంత్రణ ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు.గ్రామ స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించి, అవగాహన కార్యక్రమాలను



విస్తృతంగా నిర్వహించేందుకు సభ్యులను ఎంపిక చేశారు. అనంతరం గ్రామ ప్రజలందరితో రోడ్డు భద్రత ప్రమాణం చేయించారు.ఈనెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు 'అరైవ్-అలైవ్' కార్యక్రమాలు కొనసాగనున్నట్లు తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా నమోదవుతున్నాయని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు మరియు పాదచారులు ఎక్కువగా ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అవగాహన లోపమే ప్రమాదాలకు ప్రధాన కారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతపాక జయమ్మ, ఎస్ఐ రామన్ గౌడ్, పోలీసు సిబ్బంది, కానిస్టేబుళ్లు స్వామి, రాంబాబు, పార్వతి, సాయి, గ్రామ నాయకులు, యువత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

**-- నష్టాల్లో కూరుకుపోతున్న రైతులు :**

**మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం**

**- ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మకాలు చేస్తున్న రైతులు**

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంట కొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. మహబూబ్‌నగర్ మండలంలోని రామచంద్రపురం వైపు వెళ్తున్న సమయంలో మార్గమధ్యంలో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు ధాన్యం అమ్మకాలు చేస్తుండగా ఆయన వారితో మాట్లాడారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర కంటే క్వింటాలుకు రూ.300 నుంచి రూ.600 వరకు తక్కువకు రైతులు అమ్ముకోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఈదురుగాలులు, అకాల వర్షాలతో ఇప్పటికే రైతులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం స్పందించకుండా ఉందని విమర్శించారు. సాగునీటి సరఫరా, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, కాంటాలు ఏర్పాటు, కొనుగోలు చేసిన ధాన్యానికి సకాలంలో చెల్లింపులు, ప్రకటించిన బోనస్ అమలు---ప్రతి విషయంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కె. చంద్రశేఖర్ రావు గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకున్నారని గుర్తుచేశారు. పంటలు కోయకముందే కేంద్రాలు ఏర్పాటు చేసి, పంటల ఖర్చులకు రైతుబంధు ఇచ్చి, కొనుగోలు అనంతరం వెంటనే డబ్బులు జమ చేసి బోనస్ కూడా ఇచ్చేవారని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోళ్లు ప్రహసనంగా మారాయని విమర్శించారు.



ప్రభుత్వం నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వల్ల అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతుబంధు, నాణ్యమైన విద్యుత్, సాగునీరు అందకపోవడంతో పాటు పండించిన పంటను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు రోజుల తరబడి వరి కుప్పలపై టార్పాలిన్ కవర్లు కప్పి అక్కడే కాపలా కాస్తున్న పరిస్థితి నెలకొన్నదని చెప్పారు. సకాలంలో కొనుగోళ్లు చేపట్టకపోవడం వల్ల రైతులు నిరాశలోకి నెట్టబడుతున్నారని పేర్కొన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలని, మిల్లర్లు అధికంగా తరుగు తీయకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు మల్లు నర్సింహా రెడ్డి, రవీందర్ రెడ్డి, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో మౌనం... అక్రమార్కుల దౌర్జన్యం...

**పోలేపల్లి రోడ్లు ధ్వంసం, ప్రజల జీవనానికి ముప్పు...**

జడ్చర్ల, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి

జడ్చర్ల మండలం పోలేపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నల్లమట్టి అక్రమ రవాణా జరుగుతున్న తీరు ప్రస్తుతం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళనకు, చర్చకు దారితీస్తోంది. ప్రభుత్వ నియమాలను పూర్తిగా పక్కనబెట్టి, వ్యక్తిగత లాభాల కోసం కొందరు అక్రమార్కులు వ్యవస్థను వంచిస్తూ భారీ స్థాయిలో నల్లమట్టిని తరలించుకుంటుండగా, దీనిని అరికట్టాల్సిన బాధ్యత కలిగిన రెవెన్యూ అధికారులు మాత్రం నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సర్వే నెంబర్ 234లో పోలేపల్లి గ్రామానికి చెందిన నాగిరెడ్డి అనే రైతు పొలం నుంచి అనుమతులు లేకుండా నల్లమట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తూ భారీగా డబ్బులు ఆర్జిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ చర్యలను అడ్డుకోవాల్సిన మండల తహసీల్దార్, ఎమ్మార్వో అధికారులు విషయాన్ని పట్టించుకోకుండా 'తెలియనట్టు' వ్యవహరించడం ప్రజల్లో అసహనాన్ని మరింత పెంచుతోంది. ఇక అక్రమ రవాణా కారణంగా పోలేపల్లి నుంచి కిష్టారం వెళ్లే బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతిని, రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు. మోతాదుకు మించి టిప్పర్ వాహనాల్లో మట్టిని తరలించడం వల్ల రోడ్లు పూర్తిగా నాశనమవుతున్నప్పటికీ, బాధ్యత గల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమని స్థానికులు మండిపడుతున్నారు. గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సంబంధిత కార్యకలాపాలను పర్యవేక్షించాల్సిన జిపిఓ అధికారి సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, వాల్టా చట్టాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రజా ప్రయోజనాలను పక్కనబెట్టి, అక్రమార్కులకు మద్దతుగా నిలుస్తున్న అధికారుల వైఖరి ప్రభుత్వ ప్రతిష్టకు మచ్చతెచ్చేలా ఉందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, నల్లమట్టి అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని రోడ్లను కాపాడాలని, గ్రామ ప్రజల జీవనాన్ని రక్షించాలని స్థానికులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఈ సమస్య మరింత విస్తరించి పర్యావరణానికి, ప్రజల భద్రతకు, ప్రభుత్వ ఆస్తులకు పెద్ద ముప్పుగా మారే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.



# ఇ-అభ్యాస్ ఐఐటి కి రిదాకరీమాకు మొదటిర్యాంక్




**నాగర్ కర్నూల్ :14 ఏప్రిల్ (ప్రజా జ్యోతి)**

ఇ-అభ్యాస్ ఐఐటీ ఫౌండేషన్ ఐదవ తరగతి స్టాండర్డ్ లో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థిని జర్నలిస్ట్ సయ్యద్ రబ్బాని కూతురు రిదా కరీమా మొదటి ర్యాంకు సాధించింది.3 తరగతి స్టాండర్డ్ లో అదే పాఠశాలకు చెందిన మహమ్మద్ ఫైజాన్ రెండవ ర్యాంకు సాధించగా,6 తరగతి స్టాండర్డ్లో మేఘన రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంకు సాధించారు.హైద్రాబాద్ భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇ-అభ్యాస్ ఫౌండేషన్ బాధ్యులు డాక్టర్ భువనగిరి ఫణి పవన్ శాస్త్రి,ఉమ్మడి రాష్ట్ర మాజీ చీఫ్ సెక్రటరీ ఐ వై ఆర్ కృష్ణారావు,ఉమ్మడి రాష్ట్ర డీజీపీ అరవింద్ రావు,కిమ్స్ సన్ షైన్ ఆసుపత్రు
ల మేనేజింగ్ డైరెక్టర్,ఏవీ గురువా రెడ్డి,ప్రిన్సిపాల్ ఇంజినీర్ టీ,సూర్య ప్రకాష్ లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సింగిరెడ్డి ఫాతిమారెడ్డి,ఫిజికల్ డైరెక్టర్ వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# మురహారి దొడ్డి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**కృష్ణ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 14/2026**

నారాయణపేట జిల్లా కృష్ణ మండలశీ మురహారి దొడ్డి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గ్రామ పెద్దలు, యువకులు, కలిసి అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ఆయన చూపిన మార్గంలో నడవాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గ్రామస్తులు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# కిష్టాపూర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు

**ధన్వాడ ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి)**

నారాయణ పేట జిల్లా ధన్వాడ మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో డా బి ఆర్ అంబేద్కర్ గారి 135వ జన్మదిన వేడుకలను గ్రామ సర్పంచ్ కొండయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆంజనేయులు ఎస్ నర్సింహా రఘు శ్రీను బీమప్ప బాలరాజు బాలకృష్ణ రాజు రవి తదితరులు పాల్గొన్నారు అలాగే అంగన్వాడీ టీచర్లు వీఓఏలు రాజకీయ నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారుఅంబేద్కర్ ఆలోచనలు ఆశయాలను జీవితంలో అమలు చేయాలని నాయకులు పిలుపునిచ్చారు

